ప్రత్యేక ఓటరు జాబితా కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్

స్పెషల్ డ్రైవ్‌ను వినియోగించుకోవాలి

కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్

మహబూబాబాద్, జనవరి 21 : ఓటరు నమోదు కోసం ప్రత్యేకంగా చేపట్టిన స్పెషల్ డ్రైవ్‌ను ప్రజలు వినియోగించుకోవాలని కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ సూచించారు. ఆదివారం ఆయన మహబూబాబాద్ మండలంలోని బేతోల్, మల్యాల, చోక్లతండా, కురవి మండల కేంద్రం, డోర్నకల్ మండలం తాళ్ల సంకీస గ్రామాల్లో చేపట్టిన ప్రత్యేక ఓటరు నమోదు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఆన్‌లైన్ ద్వారా యాప్‌లో కూడా ఓటు నమోదు చేసుకోవచ్చన్నారు. 2024 జనవరి ఒకటి నాటికి 18ఏళ్లు నిండిన వారికి ఓటు హక్కు కల్పించేందుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు చెప్పారు. సాధ్యమైనంత వేగంగా పెండింగ్ దరఖాస్తులను పరిశీలించాలన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సిబ్బందికి సలహాలు, సూచనలు ఇవ్వాలని ఆదేశించారు. కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ వెంట మహబూబాబాద్, డోర్నకల్ ఆర్డీవోలు అలివేలు, నర్సింహారావు, మహబూబాబాద్, కురవి తహసీల్దార్లు భగవాన్‌రెడ్డి, సునీల్‌రెడ్డి, నరేశ్, బీఎల్‌వోలు, అధికారులు పాల్గొన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
కేసముద్రం శాఖ (20156), మెయిన్ రోడ్, కేసముద్రం-506 112.

A/C No : TL-38786279247 తేది : 17-01-2024

స్వాధీనత ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 (1) క్రింద (స్థిరాస్తి కొరకు)

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కేసముద్రం శాఖ యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి **06.11.2023** తేదీగల డిమాండ్ నోటీసు జారీచేసి, సదరు నోటీసులో తెలిపిన మొత్తం 06.11.2023 నాటికి **రూ. 12,01,049/- (పన్నెండు లక్షల ఒక వేయి నలభై తొమ్మిది రూపాయలు మాత్రమే)**లను తిరిగి చెల్లించవల్సిందిగా రుణగ్రహీత మరియు హామీదారులు: **1) M/s. అల్పా ఇండస్ట్రీస్, ప్రా॥ : మంచన వెంకటరమణ భర్త సంతోష్,** ఇం.నం. 4-631, మార్కెట్ రోడ్ దగ్గర, కేసముద్రం, వరంగల్-506112 **మరియు:** ఇం.నం. 3-165/2, జడ్పీఎస్ఎస్ స్కూల్ ప్రక్కన, కేసముద్రం వారిని కోరారు. మీరు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు మొ॥ వాటితో సహా పైన తెలిపిన మొత్తంపై కాంట్రాక్చువల్ రేట్ వంతున 07.11.2023 నుండి భవిష్యత్ వడ్డీ కూడా చెల్లించాల్సి ఉన్నారు.

హామీదారు: **శ్రీ మంచన సంతోష్ తండ్రి రాజన్న,** ఇం.నం.3-165/2, జడ్పీఎస్ఎస్ స్కూల్ ప్రక్కన, కేసముద్రం, వరంగల్-506112.

రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత, సదరు రూల్స్‌లోని రూల్ 8 మరియు 9తో చదవబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించి దిగువ సంతకందారు దిగువ వివరించబడిన ఆస్తిని **17 జనవరి, 2024న** స్వాధీనం చేసుకోవడం జరిగిందని రుణగ్రహీత/హామీదారుకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయడమైనది.

సదరు ఆస్తులతో ఏ విధమైన లావాదేవీ నిర్వహించరాదని మరియు సదరు ఆస్తులతో నిర్వహించబడు ఏవేని లావాదేవీలు 06.11.2023 నాటికి **రూ. 12,01,049/- (పన్నెండు లక్షల ఒక వేయి నలభై తొమ్మిది రూపాయలు మాత్రమే)** మరియు 07.11.2023 నుండి దానిపై తదుపరి వడ్డీ, వ్యయాలు మొ॥వి కలిపి సదరు మొత్తం కొరకు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కేసముద్రం శాఖ** యొక్క చార్జీకు లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీతను/హామీదారులను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకునేందుకు రుణగ్రహీత/హామీదారులకు లభించే సమయం గురించి తెలియజేసే SARFAESI చట్టంలోని సెక్షన్ 13లో సబ్-సెక్షన్ (8) నిబంధనలను గమనించవల్సిందిగా మేము మిమ్మల్ని కోరడమైనది.

తనఖా పెట్టిన స్థిరాస్తి వివరణ

శ్రీ M/s. మంచన సంతోష్ తండ్రి రాజన్నకు చెందిన, సబ్-రిజిస్ట్రార్ మహబూబాబాద్, జిల్లా రిజిస్ట్రార్ వరంగల్ పరిధులలో ఉన్న సబ్-రిజిస్ట్రార్ కేసముద్రం అధికార పరిధిలోని, మహబూబాబాద్ జిల్లాలో కేసముద్రం మండలం, కేసముద్రం స్టేషన్ వద్దగల 299.75 చ.అడుగులు, 314.89 చ.గజాలకు సమానం 263.28 విస్తీర్ణపు నం.4-631 గల RCC ఇల్లు యావత్తు. సరిహద్దులు: డాక్యుమెంటు నం. 4670/2016 తేది: 08-08-2016 ప్రకారం సరిహద్దులు: **తూర్పు:** సంగి వెంకన్న ఇల్లు, **పశ్చిమం:** 33 అడుగుల ప్రతిపాదిత రోడ్, **ఉత్తరం:** కరివేడుయ్య కృష్ణారెడ్డి భూమి, **దక్షిణం:** ప్లాట్ ఆఫ్ గల్లె శ్రీష్ డోర్ నం. 4-671 (భాగం).

తేది: 17.01.2024 సం/-
ప్రదేశం: కేసముద్రం అధీకృత అధికారి

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫార్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-323107

KUDA PLOTS FOR SALE

★Hanumakonda సిటికి అతి దగ్గరలో తక్షణమే నిర్మాణం చేపట్టే KUDA Plots అమ్మబడును. వెంటనే సంప్ర: T. రవి, సెల్: 9533398666
NTW-5684

PLOT FOR SALE

★బీబీ నగర్ AIIMS హాస్పిటల్ దగ్గర్లో HMDA Open Plots తక్కువ ధరలో కలవు. RERA అప్రూవ్డ్ & Bank లోన్ 60% కలదు. సంప్ర: 6309771255
NT-320381

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.
NT-319418

EDUCATION

★Admissions: రెగ్యులర్ & డిస్టెన్స్: డిగ్రీ, PG, B.Tech, M.Tech, D-Pharma, B.Pharma, B.Sc. (Agri.), B.Sc. (Nursing), B.Ed, B.Ped, MBA, MCA. Eligible for all Jobs. Ph: 8866977112, 339.
NT-319803

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557
9182777213	9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

రవిబాబుకు ఈజీఎన్ అవార్డు

బయ్యారం, జనవరి 21 : మండలంలోని ఏకలవ్య పాఠశాల ప్రిన్సిపాల్ రవిబాబు ఈజీఎన్ (ఇండియా ఎగ్జిగ్నేషనల్) అవార్డు అందుకున్నారు. విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దుతూ, పాఠశాల నిర్వహణలో ప్రతిభ కనబరిచిన అధ్యాపకులకు ఈ నెల 20న హైదరాబాద్‌లో అవార్డులు ప్రదానం చేశారు. బయ్యారం ఏకలవ్య ప్రిన్సిపాల్ రవిబాబు రాష్ట్రస్థాయి అవార్డు అందుకున్నారు.

ద్విచక్రవాహనం చోరీ

డోర్నకల్, జనవరి 21: ద్విచక్రవాహనం చోరీకి గురైన ఘటన డోర్నకల్ మున్సిపాలిటీ పరిధిలోని సుభాష్ స్ట్రీట్‌లో ఆదివారం జరిగింది. బాధితుడి కథనం ప్రకారం.. మున్సిపాలిటీలోని సుభాష్ స్ట్రీట్‌కు చెందిన చుక్క శ్రీనివాస్ శనివారం రాత్రి ఇంటి ఎదుట బైక్‌ను నిలిపాడు. గుర్తుతెలియని వ్యక్తులు వాహనాన్ని అపహరించారు. పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు బాధితుడు తెలిపాడు.

గోమాతను పూజించాలి

నెల్లికుదురు, జనవరి 21 : ప్రతి ఒక్కరూ గో మాతను పూజించాలని ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి, మహబూబాబాద్ జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, స్థలదాత ఎదళ్ల యాదవరెడ్డి అన్నారు. మండల కేంద్రానికి చెందిన అందెం శ్రీధర్, అల్లి మధుసూదన్ ఏర్పాటు చేసిన కన్యకాపరమేశ్వరీ గోశాలను ఆదివారం వారు ప్రారంభించారు. గోమాతను పూజించారు. అనంతరం మాట్లాడుతూ.. హిందూ సంప్రదాయం ప్రకారం గో మాతను పూజిస్తే మానవాళికి మేలు జరుగుతుందన్నారు. గోవు పాలు చాలా శ్రేష్టమైనవని, గో మూత్రాన్ని చాలా ఔషధాల తయారీలో వినియోస్తారని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ బీరవెల్లి యాదగిరిరెడ్డి, ఎంపీటీసీ వెన్నాకుల వాణీశ్రీనివాస్, పార్వతమ్మగూడెం సర్పంచ్ పరుపాటి రుక్మిణీవెంకట్‌రెడ్డి, నైనాల ఎంపీటీసీ పెరుమాండ్ల గుట్టయ్య, ప్రముఖ వ్యాపారవేత్త వేముల బాబ్జీ, నాయకులు, పెద్దలు కాసం వెంకటేశ్వర్‌రెడ్డి, గొల్లపల్లి ప్రభాకర్, రత్నపురపు యాకయ్య, కే కృష్ణమూర్తి, సంతోశ్, కాసం రంజిత్‌రెడ్డి పాల్గొన్నారు.

'ఓటరు నమోదు' పరిశీలన

డోర్నకల్, జనవరి 21 : డోర్నకల్ మున్సిపాలిటీ, మండలంలో కొత్త ఓటరు నమోదు ప్రక్రియ కొనసాగుతున్నది. ముల్కలపల్లిలోని 244, 245 పోలింగ్ కేంద్రాల్లో ఓటరు నమోదు ప్రక్రియను ఆదివారం తొర్రూరు ఆర్డీవో నర్సింహారావు పరిశీలించారు. బీఎల్‌వోలకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శశిధర్, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలిస్తున్న ఆర్డీవో నర్సింహారావు

గుంజేడు ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

కొత్తగూడ, జనవరి 21 : గుంజేడు ముసలమ్మ ఆలయంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. కాంగ్రెస్ నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపల్లి రవీందర్ రావు, వేముల సాంబయ్యగౌడ్, ఓర్సు తిరుతి, పాలాయి శ్రీనివాస్ పాల్గొన్నారు.

మేడారం జనమయం..

గద్దెల ప్రాంగణంలో భక్తుల రద్దీ

- తల్లుల దర్శనానికి పెరుగుతున్న భక్తుల తాకిడి
- రద్దీగా మారుతున్న జాతర పరిసరాలు

తాడ్వాయి, జనవరి 21 : సమ్మక్క-సారలమ్మ దర్శనానికి భక్తుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్నది. మహా జాతరకు మరికొద్ది రోజుల సమయమే ఉండడంతో ముందస్తుగా మొక్కులు చెల్లించుకుంటున్నారు. ఆదివారం ఒక్క రోజే సుమారు లక్ష మందికి పైగా తరలివచ్చినట్లు దేవాదాయశాఖ అధికారులు వెల్లడించారు. జంపన్నవాగులో పుణ్యస్నానాలు చేసి గద్దెల వద్దకు చేరుకుని మొక్కులు చెల్లించుకున్నారు. తెలంగాణతో పాటు పలు రాష్ట్రాలకు చెందిన భక్తులు తల్లులను దర్శించుకున్నారు. జాతర పరిసరాల్లో ఎటు నాలుగు కిలోమీటర్ల దూరం వరకు భక్తులు విడిది చేశారు. భక్తుల వాహనాలతో మేడారం రద్దీగా మారింది.

వాహనాల మళ్లింపు

అమ్మవార్ల దర్శనానికి వేలాది మంది భక్తులు తరలి రావడంతో పోలీసులు వాహనాలను మళ్లించారు. భక్తులకు దర్శనంలో ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకున్నారు. జంపన్నవాగు దాటిన అనంతరం హరితహోటల్ దగ్గర వరకు వాహనాలను అనుమతిస్తూ పార్కింగ్ ప్రదేశాలకు వాహనాలను మళ్లిస్తున్నారు. అక్కడి నుంచి కాలినడకను భక్తులు అమ్మవార్ల దర్శనానికి వెళుతున్నారు. వాహనాలను గద్దెల వరకు అనుమతిస్తే ట్రాఫిక్ జామ్ సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉండటంతో పోలీసులు వాహనాలను హరిత హోటల్ ముందున్న పార్కింగ్‌తో పాటు గద్దెల వెనకాల మ్యూజియం వద్ద ఏర్పాటు చేసిన పార్కింగ్‌కు తరలిస్తున్నారు. మధ్యాహ్న సమయంలో వాహనాల సంఖ్య పెరగడంతో సుమారు అరగంట పాటు ట్రాఫిక్ జామ్ ఏర్పడడంతో పోలీసులు ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.

ఎత్తు బంగారం కోసం చిన్నారికి తులాభారం

భక్తులకు క్లాత్ బ్యాగులు అందజేస్తున్న పీఓ

ప్లాస్టిక్ నివారణకు కృషి చేయాలి

- ఐటీడీఏ పీవో అంకిత్
- జూట్ బ్యాగులు వినియోగించాలని మేడారంలో ర్యాలీ

తాడ్వాయి, జనవరి 21 : ప్లాస్టిక్ నిషేధానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఐటీడీఏ పీవో అంకిత్ అన్నారు. ప్లాస్టిక్ రహిత మేడారం జాతర నిర్వహించాలని కోరుతూ ఆదివారం 'ఇంగ్లిష్ మీడియం పాఠశాల విద్యార్థులతో అమ్మవార్ల గద్దెల నుంచి జంపన్నవాగు వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ముందుగా అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసి పూజారులకు జూట్ బ్యాగులు, గుడ్డ సంచులు అందజేశారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్థాలతో కూడిన బ్యానర్‌ను ప్రదర్శిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. జాతరకు వచ్చే భక్తులు జూట్, క్లాత్ బ్యాగులు తీసుకురావాలని, ప్లాస్టిక్ నిషేధానికి నడుం బిగించాలని కోరారు. అనంతరం భక్తులకు బట్ట సంచులను అందజేశారు.

అభివృద్ధి పనుల పరిశీలన

జాతర పరిసరాల్లో అభివృద్ధి పనులను పీవో అంకిత్ పరిశీలించారు. జంపన్నవాగులో ఇసుక చదును పనులతో పాటు బ్యాటరీ ఆఫ్ ట్యాప్స్ ఏర్పాటు, జంపన్నవాగు ప్రాంతంలోని పార్కింగ్ ప్రదేశాలు, ట్రాఫిక్ నిర్వహణ తదితర పనులను పరిశీలించారు. అనంతరం ఆదివాసీ మ్యూజియాన్ని సందర్శించి పెయింటింగ్ పనుల్లో అధికారుల పర్యవేక్షణ ఉండాలని, నాణ్యతాప్రమాణాలు పాటించాలని అసిసెంట్ క్యూరేటర్, టెక్నికల్ క్యూరేటర్‌లను ఆదేశించారు. ఎన్‌పీడీఎల్, పీఆర్ శాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న పనుల పురోగతిపై ఆరా తీశారు. ఏపీవో వసంతరావు, మేడారం ఈవో రాజేంద్రం, ఏటీడీవో దేశీరామ్, ఇంజినీరింగ్ అధికారులు ఉన్నారు.

యాదవుల అభివృద్ధికి ప్రభుత్వం సహకరించాలి

తెలంగాణ యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు రాజు

పెద్దవంగర, జనవరి 21: యాదవుల ఆర్థికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకరించాలని తెలంగాణ యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు సూత్రపు రాజు యాదవ్ కోరారు. ఆదివారం మండల కేంద్రంలోని సాయి గార్డెన్స్‌లో తెలంగాణ యాదవ మహాసభ మండల కమిటీ ఎన్నిక, నూతన సంవత్సర క్యాలెండర్‌ను సంఘ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. మండల అధ్యక్షుడిగా రెడ్డబోయిన గంగాధర్‌యాదవ్, ప్రధాన కార్యదర్శిగా జిట్టే రమేశ్‌యాదవ్, ఉపాధ్యక్షులుగా సుభాష్‌యాదవ్, వీరన్నయాదవ్, సహాయ కార్యదర్శులుగా భిక్షపతియాదవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యాదవుల అభివృద్ధే లక్ష్యంగా కేసీఆర్ ప్రభుత్వం గొర్రెలను పంపిణీ చేసిందని, రెండో విడుత కోసం డీడీలు తీసిన లబ్ధిదారులకు కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే గొర్రెలను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ యాదవ మహాసభ అభివృద్ధిపై చర్చించి ఎజెండాను రూపొందించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పీ పూర్ణచందర్‌యాదవ్, వెంకన్నయాదవ్, కుమారస్వామియాదవ్, పరమేశ్‌యాదవ్, సమ్మయ్యయాదవ్ పాల్గొన్నారు.

గంగాధర్‌యాదవ్



నూతన మండల కమిటీ సభ్యులు

సమావేశంలో పాల్గొన్న కమిటీ సభ్యులు

జడ్‌పీహెచ్‌ఎస్ గోల్డెన్ జూబ్లీని ఘనంగా నిర్వహిస్తాం

నెల్లికుదురు, జనవరి 21 : మండలంలోని మునిగలవీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గోల్డెన్ జూబ్లీ వేడుకలను ఘనంగా నిర్వహిస్తామని సెలబ్రేషన్ కమిటీ అధ్యక్షుడు బియ్యాల దేవేందర్‌రావు తెలిపారు. మునిగలవీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తయింది. ఈ క్రమంలో జూబ్లీ వేడుకలు నిర్వహించేందుకు పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాల ఆవరణలో సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. కమిటీ అధ్యక్షుడు మాట్లాడుతూ.. పాఠశాల గోల్డెన్ జూబ్లీ వేడుకల తేదీల నిర్ణయం, వేడుకల్లో నిర్వహించే కార్యక్రమాలు, పాఠశాలకు అందించే సాయం, నిధుల సమీకరణ తదితర అంశాలపై చర్చించినట్లు తెలిపారు. త్వరలో తేదీలను ప్రకటిస్తామన్నారు. గ్రామస్తులు, పాఠశాల పూర్వ విద్యార్థులు ఈ వేడుకల్లో భాగస్వాములై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గోల్డెన్ జూబ్లీ కమిటీ ప్రధాన కార్యదర్శి తిరుమలాచార్యులు, సర్పంచ్ నల్లాని నవీన్ రావు, ఎంపీటీసీ నల్లాని శోభ, కమిటీ సభ్యులు బియ్యాల దయాకర్‌రావు, కోమండ్ల సోమేశ్వర్‌రావు, కొండ్లె సత్యనారాయణ, నల్లాని ప్రవీణ్‌రావు, కోడమురు రమేశ్, మాజీ సర్పంచ్ పట్నంశెట్టి నాగరాజు పాల్గొన్నారు.

సోషలిస్ట్ సమాజ స్థాపన కోసం పోరాడాలి

లెనిన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

తొర్రూరు, జనవరి 21: సమసమాజ స్థాపన కోసం పోరాడాలని సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు తమ్మెర విశ్వేశ్వర్‌రావు అన్నారు. లెనిన్ వర్ధంతి సందర్భంగా తొర్రూరు డివిజన్ కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో ఆదివారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విశ్వేశ్వర్ మాట్లాడుతూ.. లెనిన్ సోషలిజం స్థాపన కోసం ప్రపంచ వ్యాప్తంగా కార్మిక వర్గాన్ని ఏకం చేసి, వారి హక్కుల సాధన కోసం పాటుపడినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఓమ భిక్షపతి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు గణపురం లక్ష్మణ్, సీపీఐ తొర్రూరు మండల సహాయ కార్యదర్శి బంధు మహేందర్, ఏఐటీసీ నాయకులు మంగళంపల్లి మల్లయ్య, మంగళంపల్లి ఎల్లయ్య పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతుకు ఆర్థికసాయం

నెల్లికుదురు, జనవరి 21 : రోడ్డు మరమ్మతు కోసం నెల్లికుదురుకు చెందిన పులి రామచంద్రు రూ. 20వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ ఎదురుగా 20 మంది రైతులకు వంద ఎకరాల భూమి ఉందని, ఆ భూముల్లో వ్యవసాయ పనుల కోసం వెళ్లేందుకు దారిలేక రైతులు ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు. రోడ్డు మరమ్మతు కోసం ఆర్థికసాయం చేయాలని రైతులు కోరడంతో రూ.20 వేలు అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మస్కపురి రమేశ్, పోతుగంటి శ్రీనివాస్, యాకయ్య, వెంకన్న, రామచంద్రు, సారమ్మ, రంగయ్య, జీ వీరయ్య, నాగరాజు, వెంకన్న, మల్లయ్య, వెంకన్న, యాక య్య, రాజు, స్వామి, వరిపల్లి మల్లయ్య పాల్గొన్నారు.

సోలార్ ఫెన్సింగ్ కోసం విరాళం

గార్ల, జనవరి 21 : రాంపురం గ్రామస్తులు పులి గోపాల్‌రెడ్డి, ప్రమీల దంపతులు గతంలో మర్రిగూడెం వేటవేంకటేశ్వర స్వామి ఆలయం అభివృద్ధికి రూ.కోటి 10లక్షల విరాళం అందించారు. వారి కోడలు జర్మనీ దేశవాసి పులి తాన్య ఆలయం చుట్టూ సోలార్ ఫెన్సింగ్ కోసం రూ.1,05,000 విరాళం అందించగా, పనులను పూర్తి చేసి ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలోఆలయ చైర్మన్ అమర్‌చంద్, పుల్లఖండ రమేశ్ బాబు, గంగావత్ లక్ష్మణ్‌నాయక్, పీ శ్రీనివాస్, కృష్ణారెడ్డి, సత్యనారాయణరెడ్డి, వెంకట్‌రెడ్డి, విజయ్ పాల్గొన్నారు.

విరాళం అందజేస్తున్న గోపాల్‌రెడ్డి కుటుంబ సభ్యులు

అయోధ్య రామయ్య అక్షింతలు పంపిణీ

డోర్నకల్, జనవరి 21 : అయోధ్య రాములోరి అక్షింతలను ఆదివారం రామ భక్తులు ఫకీరాతండాలో ఇంటింటికీ తిరిగి పంపిణీ చేశారు. భక్తి పాటలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుగులోత్ సునీత, గుగులోత్ శ్రీను, బానోత్ జెత్‌రాం, కృష్ణ, లింగయ్య పాల్గొన్నారు.

దంతాలపల్లిలో..

దంతాలపల్లి : రాములోరి అక్షింతల పంపిణీ కార్యక్రమం మండలంలో సందడిగా సాగుతున్నది. ఆదివారం రామ భక్తులు దాట్ల, దంతాలపల్లి, కుమ్మరికుంట్ల గ్రామల్లో ఇంటింటికీ తిరిగి అంక్షితలు పంపిణీ చేశారు.

డోర్నకల్: అక్షింతలు పంపిణీ చేస్తున్న భక్తులు

చిన్నగూడూరు : మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్‌కు అక్షింతలు అందిస్తున్న అర్చకులు

చిన్నగూడూరులో..

చిన్నగూడూరు: మండలంలోని ఉగ్గంపల్లి, పగిడిపల్లి గ్రామాల్లో ఆదివారం అయోధ్య నుంచి వచ్చిన రాములోరి అక్షింతలకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రామ భక్తులు ఆయా గ్రామాల్లో శోభాయాత్ర నిర్వహించి ఇంటింటికీ పంపిణీ చేశారు. ఉగ్గంపల్లిలో అర్చకులు మధు, సర్పంచ్ పూలమ్మ, ఎంపీటీసీ ఉదయమ్మ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్‌కు శ్రీరాముడి అక్షింతలను అందజేశారు. కార్యక్రమంలో కొమురెల్లి, అంబరీష, శివయ్య, వెంకన్న, లక్ష్మణ్, శ్రీను పాల్గొన్నారు.

బయ్యారంలో..

బయ్యారం: అయోధ్య నుంచి వచ్చిన రాములోరి అక్షింతలను రామభక్తులు ఆదివారం మండలంలోని ఇర్సులాపురం, రామచంద్రపురం గ్రామాల్లో ప్రతిఇంటికీ పంపిణీ చేశారు. అంతకుముందు అక్షింతలను హనుమాన్ దేవాలయాల్లో ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. పురవీధుల్లో ఊరేగించారు. అనంతరం ఇంటింటికీ అక్షింతలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాసమళ్ల నాగేశ్వరావు, ఎనుగుల ఐలయ్య, రేఖా ఉప్పలయ్య, తోట్టి కృష్ణ, లింగయ్య, రామూర్తి, శ్రీను పాల్గొన్నారు.

బయ్యారం: ఇర్సులాపురంలో రాములోరి అంక్షితలను ఊరేగిస్తున్న భక్తులు, దంతాలపల్లిలో అంక్షితల ఊరేగింపు..

కేజీకేఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

పెద్దవంగర, జనవరి 21 : మండల కేంద్రంలోని పోలీస్టేషన్‌లో కల్లుగీత కార్మిక సంఘం (కేజీకేఎస్) నూతన క్యాలెండర్‌ను ఎస్సై పీ రాజు మండల అధ్యక్షుడు రవిగౌడ్‌తో కలిసి ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రవిగౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ కల్లుగీత కార్మికులను అన్ని విధాలా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ బాలాజీ, సంఘ నాయకులు యాకయ్య, అయోధ్య, హరీశ్, సతీశ్, వెంకన్న, కమలాకర్‌గౌడ్, సత్యనారాయణ, రమేశ్ పాల్గొన్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్సై రాజు, సంఘ నాయకులు